

టేకులపల్లి: ఓటు హక్కు వినియోగించుకుంటున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ









అన్నపురెడ్డిపల్లిలో ఓటు వేసిన నూతన ఓటర్లు

# ఓటెత్తారు !

**ఇల్లెందు, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతం**

ఇల్లెందు, నవంబర్ 30: ఇల్లెందు నియోజకవర్గవ్యాప్తంగా 241 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు సాగింది. పోలింగ్ కేంద్రాలను ఆర్వో జె.కాశయ్య, డీటీ ముత్తయ్య పరిశీలించారు. డీఎస్పీ రమణామూర్తి, సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో 650 మంది పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. నియోజకవర్గవ్యాప్తంగా 144 సెక్షన్ అమలైంది.

**టేకులపల్లి మండలంలో..**

టేకులపల్లి, నవంబర్ 30: టేకులపల్లి మండలవ్యాప్తంగా 44 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కాలేజీ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇలా..**

అశ్వారావుపేట, నవంబర్ 30: అశ్వారావుపేట నియోజకవర్గంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు దమ్మపేట మండలం తాటి సుబ్బన్నగూడెంలో, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మందలపల్లిలో, కాంగ్రెస్ అభ్యర్థి గండుగులపల్లిలో, బీజేపీ మద్దతులో పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి పట్వారీగూడెంలో ఓటు వేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 4 గంటల వరకు సాగింది.

**అశ్వారావుపేట మండలంలో..**

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 30: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 4.00 గంటల తర్వాత బయట నుంచి ఓటర్లు కేంద్రాల్లోకి రాకుండా అధికారులు అడ్డుకున్నారు. అప్పటికే పోలింగ్ బూత్‌లకు చేరుకున్న ఓటర్లతో రాత్రి 7.00 గంటల వరకు ఓటు వేయించారు. తిరుమలకుంట 136 బూత్‌లోని ఈవీఎం కొద్దిసేపు మొరాయించింది.

**దమ్మపేట మండలంలో..**

దమ్మపేట, నవంబర్ 30: మండలంలోని 52 కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా జరిగాయి. ఓటర్లు ఎంతో ఉత్సాహంగా వచ్చి ఓటు వేశారు. కొత్త ఓటర్లు ఓటు వేసిన తర్వాత ఆనందాన్ని వ్యక్తం చేశారు. విదేశాల్లో ఉన్న యువతులు ఓటు కోసమే ప్రత్యేకంగా వచ్చారు. వారు దమ్మపేట ఓటు వేశారు.

దమ్మపేట రూరల్, నవంబర్ 30: మండలంలోని నాయుడుపేట పోలింగ్ కేంద్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు, ఆయన భార్య శ్యామల, కుమారుడు రాము ఓటు వేశారు.

**చండ్రుగొండ మండలంలో..**

చండ్రుగొండ, నవంబర్ 30: మండలంలోని 27 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బాలియతండాలో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. అయ్యన్నపాలెం గ్రామంలో పోలింగ్ మధ్యలో గంటసేపు ఈవీఎం మొరాయించింది.

**అన్నపురెడ్డిపల్లి మండలంలో..**

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 30: మండలంలోని 20 పోలింగ్ కేంద్రాల్లో పోలీసుల పటిష్ట బందోబస్తు నడుమ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొత్తగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లు ఉత్సాహంతో ఓటు వేశారు. పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు గణేష్ పరిశీలించారు.

**పోలింగ్ కేంద్రాల పరిశీలన**

చండ్రుగొండ, నవంబర్ 30: మండలంలోని చండ్రుగొండ, దామరచర్ల, అయ్యన్నపాలెం తదితర గ్రామాల్లోని కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకుడు జి.గణేష్ పరిశీలించారు.



టేకులపల్లి: వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న యువకుడు



ఇల్లెందు: ఓటు వేసేందుకు బారులుతీరిన ఓటర్లు



అశ్వారావుపేట టౌన్‌లో..



అన్నపురెడ్డిపల్లి: ఓటు హక్కు వినియోగించుకున్న నూతన ఓటర్లు



అశ్వారావుపేట: ఓటు వేసేందుకు వస్తున్న దివ్యాంగుడు



దమ్మపేట: ఓటు హక్కు వినియోగించుకున్న యువతి



దమ్మపేట: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అభ్యర్థి మెచ్చా



దమ్మపేట: ఓటు హక్కు వినియోగించుకున్న యువత



అశ్వారావుపేట టౌన్‌లో..



అశ్వారావుపేట: ఓటు వేసేందుకు క్యూలో నిలుచున్న ఓటర్లు







దమ్మపేట, చండ్రుగొండ, అశ్వారావుపేట రూరల్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు